# సత్యవాక్కు

# THE WORD OF TRUTH

క్రైస్తవ తెలుగు మాసపత్రిక

FEBRUARY - 2000

# సంక్షిప్త వార్తలు

1999 డిశంబరు 28వ తేదీ మంగళవారం సాయంత్రం పశ్చిమగోదావరి జిల్లా కొవ్వూరులోని క్రీస్తుసంఘము ప్రధమ వార్షికోత్సవము జరుపుకొని, స్తుతికూటమును ఏర్పాటుచేసిరి. ఆ కూటమునకు పరిసర గ్రామములనుండియు పట్టణముల నుండియు అనేక సోదర సోదరీలు కూడివచ్చిరి. కొవ్వూరు క్రీస్తు సంఘ సువార్తికులు విశ్వేశ్వరరావ్ గారు అధ్యక్షులుగా యుండి కూటమును చక్కని ఆత్మీయ వాతావరణములో నడిపించిరి. సోదరులు పి.యస్.ఆర్.జయపాల్ (ర్యాలి), వి.సుదర్శనరావ్ (రాజమండ్రి), మరియు జాషువా గూటం గార్లు వాక్య పరిచర్య గావించిరి. సోదరులు విశ్వేశ్వరరావ్ గారు చేయుచున్న గొప్పపనిని, సాధించిన అభివృద్ధిని అభినందించిరి. కూటము అనంతరం వచ్చినవారందరికీ కొవ్వూరు క్రీస్తు సంఘము ప్రేమవిందునిచ్చిరి.

1999 డిశంబరు 30వ తేదీ గురువారం నాడు పశ్చిమ గోదావరి జిల్లా భీమవరం పట్టణములో సువార్తికుల సదస్సు జరిగెను. అది గత శతాబ్దము యొక్క ఆఖరి సువార్తికుల సదస్సు గనుక పలు గ్రామముల నుండి సువార్తికులు అత్యానందముతో కూడి వచ్చిరి. "విగ్రహారాధనను బైబిలు ఖండించుచున్నదా? మనము దేవుని ఎట్లు ఆరాధింపవలెను?" అను అంశమును ఆరోజు సోదరులు దేవుని వాక్యపు వెలుగులో చర్చించిరి. గొప్ప సత్యములను దేవుని గ్రంధము నుండి వెలికితీసిరి. సోదరులు జాషువా గూటం గారు సదస్సును సమర్ధవంతముగా నడిపించిరి. సువార్తికుల సదస్సు యెంట్రుకోన నుండి వచ్చిన సి.హెచ్. యేసుదాసు గారి ప్రార్ధనతో ఆరంభమాయెను. సోదరులు డి.చిరంజీవి (బండార్లంక), యన్.ఏలియా (దేవగుప్తం), డి.రంగారావ్ (గొల్లవిల్లి), గొల్లరాజారావ్ (భీమవరం), బి.ప్రసాదరావ్ (గునుపూడి), మరియు బూల యోహాను (పల్లంకుర్రు) గార్లు చర్చలో పాల్గొని వాక్యము నందించిరి. బైబిలు విగ్రహారాధనను ఖండించుచున్నది. "నీ దేవుడైన యెహోవాను నేనే... నేను తప్ప వేరొక దేవుడు నీకు ఉండకూడదు". విగ్రహము మానవుల చేతిపని. "వెండి బంగారముల చేత పనివారు దానిని అలంకరింతురు, అది కదలక యుండునట్లు మేకులు పెట్టి సుత్తెలతో బిగగొట్టి దాని నిలుపుదురు. అవి తాటి చెట్టువలె తిన్నగా యున్నవి. అవి పలుకవు నడువ నేరవు గనుక వాటిని మోయవలసి వచ్చెను; వాటికి భయపడకుడి. అవి హానిచేయనేరవు, మేలు చేయుట వాటి వలన కాదు" అని బైబిలు చెప్పుచున్నది (యిర్మియా 10:2-5). "లోకమందు విగ్రహము వట్టిదనియు, ఒక్కడే దేవుడు తప్ప వేరొక దేవుడు లేడనియు ఎరుగుదుము. దేవతలనబడినవి యున్నను, మనకు ఒక్కడే దేవుడున్నాడు. ఆయన తండ్రి; ఆయననుండి సమస్తమును కలిగెను; మనము ఆయన ద్వారా కలిగిన వారము. అయితే అందరియందు ఈ జ్ఞానము లేదు" (1కొరింథీ 8:4-6). దేవుడు ఆత్మ గనుక ఆయనను ఆత్మతోను, సత్యముతోను ఆరాధించవలెనని

# సత్యవాక్కు

# THE WORD OF TRUTH

P.O. Box 80, Kakinada, A.P. 533 001

Phone : 0884 - 63722

Editor :

**JOSHUA GOOTAM**

**Pleading for Restoration of First Century Christianity**

సంపుటి 20 ఫిబ్రవరి 2000 సంచిక 7


## మీ యోచన లేమిటి ?

(What are your Plans ? )

బైబిలును చదువుచుండగా, తన ప్రజలను గూర్చి దేవుడు చేయు యోచనలను మనము మనసునందుంచుకొనగలము. ఇశ్రాయేలీయులే గాక తన్ను వెంబడించు వారిని గూర్చి ఆయన యోచించుచుండెను. ఆయన తన కుమారుడైన యేసుక్రీస్తును పంపించుటకును, ఆయన ద్వారా ఒక ఆత్మీయ రాజ్యమును అనగా సంఘమును స్థాపించుటకును ఆయన వాగ్దానము చేసెను.

దేవుడు తన యోచనలనెట్లు నెరవేర్చెనో తెలిసికొనుట ఆసక్తికరముగా యుండును. వాగ్దానము చేయబడి ప్రవచింపబడిన రీతిగా క్రీస్తు వచ్చెను (ఆది 3:15; యెషయా 53; మత్తయి 1). ఆయన మానవుల మధ్య జీవించి త్వరలో సంభవింపబోవు సంగతులను గూర్చి అపొస్తలులను సిద్ధపరచెను. ఈ లోక

పాపముల కొరకు ఆయన సిలువపై చనిపోయెను. మరియు రాజ్యము లేక సంఘము స్థాపించబడెను. ఇదంతయు టైము ప్రకారమే జరిగెను (యోహాను 3:16; మత్తయి 16;18,19; అపొ.కా.2).

దేవునికి ఇతర యోచనలు ఉండెను. ప్రభువు క్రమముగా వాటిని నెరవేర్చ సాగెను. నిశ్చయముగా వీటిలో ఏదియు గలిబిలిగా గాని, అకస్మాత్తుగా గాని జరుగలేదు. ఆలస్యమైపోయినందు వలనగాని అనుకొనని రీతిగా వేరొకటి సంభవించుట వలన గాని ఆయన ఎన్నడు తన సంకల్పమును మార్చనవసరము లేకపోయెను.

ఒక క్రైస్తవునిగా, బోధకునిగా, సంఘముగా మీ యోచనలేమిటి ? అని యడుగుటకు ఈ సంగతులను మీకు సూచించితిని. ఏ విధమైన సంకల్పము లేకుండ మన సహోదరులలో ఎక్కువమంది తమ జీవితమును గడుపుచున్నారు. సాధించుటకు ఏ విధమైన లక్ష్యము వారికి లేదు. వారు రోజు రోజుకు జీవించుచు జరిగే సంగతులను జరుగనిచ్చుచునే యుందురు. తత్ఫలితముగా వారు సాధించేది ఏమియు ఉండదు.

ఒక పాఠశాల గాని, వ్యాపారము గాని, ప్రభుత్వము గాని మరింకేదైన గాని ఏ విధమైన లక్ష్యము లేకుండ, భావిని గూర్చి తలంపులు లేకుండ యుండుట ఆలోచించుము. నిజానికి వారట్లు పనిచేయరు. అలా చేసిన యెడల త్వరలోనే వారు విఫలమగుదురు. ప్రభువు బిడ్డలమైన మనము ఈలోకసంబధులవలె ఎందుకు తెలివి కలిగియుండలేము ? (లూకా 16:8).

సువార్త బోధకునిగా నీవు భవిష్యత్తును గూర్చి సిద్ధపడవలెను. నీకొక ఉద్యోగ మున్నదని, జీతము వచ్చుచున్నదని అనుకొనుట చాలదు. వీలైనంతమట్టుకు నీవు విద్యనభ్యసించుట, బహుశ ఒక బైబిలు పాఠశాలలో తర్ఫీదు పొందుట మంచిది. వీటన్నిటికిపైన నీవు వ్యక్తిగతముగా బైబిలును ధ్యానించు సమయమును

కలిగి యుండుట అత్యావసరము. నీవు దేవుని వాక్యమును తెలిసికొనకుండా నీ పనిని సరిగ చేయుట అసంభవము. నీవు ఒక స్థానిక సంఘముతో గాని లేదాఎక్కువ సంఘములతో గాని పనిచేయుచున్న యెడల నీవు బోధించు గ్రామములలో సాధ్యమైనంత మట్టుకు ఎక్కువ వ్యక్తిగత సువార్త పనిచేయవలెను. సభ్యుల గృహములలోను, సభ్యులు కానివారి గృహములలోను నీవు బైబిలు పఠనము జరిగించవలెను. మీ స్థానిక సంఘములలో ఆరాధనకు ముందు బైబిలు తరగతిని నడిపించుటకు స్థానిక సహోదరులను ప్రోత్సహించవలెను. ఆరాధనకు హాజరగు వారి సంఖ్యను బట్టి పెద్దలకు, పిన్నలకు వేర్వేరు బైబిలు తరగతులను నడిపించ వలెను.

నీవు ఏరకమైన ప్రసంగములను చేయుచున్నావు ? నీవు రకరకాల అంశము లను గూర్చి బోధింతువా ? నీవు ఆత్మలను మార్పు చేయడానికి ప్రయత్నింతువా ? నమ్మకముగా లేని సభ్యులు ప్రభువునొద్దకు తిరిగి వచ్చునట్లు వారిని ప్రోత్సహించు చున్నావా ? మీ ప్రాంతములో యున్న సువార్తికులతో నీవు సహవాసము కలిగి యున్నావా ? సువార్త బోధించుటకు సంఘములో యున్న యౌవనులను నీవు ప్రోత్సహించుచున్నావా ? మీ సంఘములో స్త్రీల కూటము జరుగుచున్నదా ? మీ పరిసర గ్రామములకు క్రీస్తు సంఘము వ్యాపించేటట్లు నీవు సహాయ పడుచున్నావా ?

స్థానిక సంఘముగా మీరు దిట్టమైన నాయకులను సిద్ధపరచుచున్నారా ? సంఘ కార్యాచరణ కూటమును(Business meeting) మీరు క్రమముగా నడిపించుచున్నారా ? 1తిమోతి 3, తీతు 1 ప్రకారము పెద్దలు పరిచారకులుగా కొందరు తయారు కాగల్గునట్లు మీరు ప్రయత్నించుచున్నారా ?

మీ స్వంత ఆరాధన స్థలమును కలిగి యున్నారా ? లేని యెడల ఒక దాని నిర్మించుకొనుటకు ప్రయత్నించుచున్నారా ? మీరు స్వయం పోషకులా ? లేనియెడల అట్లు కాగల్గునట్లు కృషి చేయుచున్నారా ? మీ బోధకుని నుండి

మీరేమైనా కోరుదురా ? అతడు సత్యమునే బోధించునట్లు మీరు జాగ్రత్త కలిగి యున్నారా ? (1యోహాను 4:1).

ధర్మకార్యములు చేయు యోజన మీకేమైనా యున్నదా ? ఒక స్థానిక సంఘముగా మీరు మీ సభ్యులను, గ్రామ సభ్యులను బాగుగా ఎరిగినవారై యుండవలెను. వారి ప్రత్యేకావుసరములలో మీరు సహాయపడుటకు అప్పుడు వీలగును. ఇది వారి అవుసరము మీదను, దానిని పొందుటకు వారి అర్హత మీదను, దానిని తీర్చుటకు మీ స్తోమత మీదను ఆధారపడి యుండును.

మీ స్థానిక సంఘాభివృద్ధి కొరకు, మీ ప్రాంతములో సువార్త వ్యాప్తికొరకు మీ యోజన యేమిటి ? ఇందు నిమిత్తము మీరేమైనా యోచించుచున్నారా ? ఈ కార్యక్రమములో సంఘ సంభ్యులనందరిని కలుపుచున్నారా ?

మీరు క్రమశిక్షణ నవలంబించుచున్నారా ? ఇది సభ్యులకు సహాయము చేయుటకే గాని వారిని నెట్టివేయుటకు కాదు. ఇది అవలంబించబడనిచోట సభ్యులు తమ ఇష్టము వచ్చినట్లు వారు జీవించుచు ఇంకా నమ్మకమైన సభ్యులుగానే పరిగణింపబడ గోరుదురు. సంఘము ప్రవిత్రముగా ఉంచబడవలెను. ఒకడు బహిరంగముగా పాపము చేసిన యెడల అతడు మారుమనస్సు పొంది దేవుని నుండియు, సంఘము నుండియు క్షమాపణ కోరవలెనని ప్రభువు చెప్పుచున్నాడు. అతడట్లు చేయని యెడల సంఘ సభ్యుడొకడు అతని దగ్గరకు వెళ్ళి తన జీవితము నతడు సరిదిద్దుకొనునట్లు అతనిని ప్రోత్సహించవలెను. అతడు అట్లు చేయని యెడల ముందు వెళ్ళిన సభ్యునితో ఒకరిద్దరు సభ్యులు అతని యొద్దకు వెళ్ళి హెచ్చరించవలెను. అతడింకను నిరాకరించిన యెడల, అతని సంగతి సంఘము యెదుట ఉంచవలెను. అయినను అతడు తన జీవితమును మార్చుకొనని యెడల సంఘము అతని నుండి తొలగిపోవలెను. అపొ.కా.8; యాకోబు5:16; మత్తయి 18:15-17 లను చదువండి. ఇటువంటి విషయములను అనేకసార్లు మనము నిర్లక్ష్యము చేయుదుము అందువలన దానిని తరువాత సరిజేయుట కష్టమగును. అన్ని విషయములలోను దేవుని సంకల్పము ననుసరించుట యుక్తము.

సంఘ సభ్యునివలె నీవు సంఘకూటములన్నిటికి హాజరగుదువా ? (అపొ.కా. 20:7; హెబ్రీ 10:25). ఒక భర్తవలె, తండ్రివలె నీ భార్యాబిడ్డలను ఆరాధనకు తీసికొని వెళ్ళుదువా ? నీవు అభివృద్ధి జెందిన ప్రకారము నీ కానుకలను సమర్పింతువా ? ప్రభువు పనిలో నీవు ఏ విధముగా సహాయపడుచున్నావు ? నీ స్నేహితులలో ఎవరికైనా సువార్త చెప్పుటకు నీవు ఎన్నడయినా ప్రయత్నము చేసావా ? లేక వారిని కూటములకు ఎన్నడయినా ఆహ్వానించావా ?

క్రీస్తు సువార్త వ్యాప్తికొరకు ఏమియు సాధించకుండ నీ జీవితమును గడుపుటకు ప్రయత్నించవద్దు. ఒక క్రైస్తవునిగా ప్రభువు నీపై ఆధారపడి యున్నాడని గుర్తుంచుకొనుము. నీవు పనిచేయని యెడల ప్రభువు పని జరుగుదు.

నీవు సిద్ధపడి, క్రమశిక్షణ గలిగి, నీ సమయమును తరుణములను జ్ఞానయుక్తముగా ఉపయోగించవలెనని మిమ్మును ప్రోత్సహించగోరుచున్నాను. తరుణములు లేనియెడల వాటిని కల్పించుకొనుము. కొందరు పనులు చేయించుదురు, వారు విజయమును సాధించుదురు. మరికొందరు ఏమియు సాధించక నిష్ఫలులగుదురు. ఎందువలన ? దీనికొక కారణముండవలెను. దీనికి విశ్వాసము, ఉత్సాహము, పట్టుదల, కృషి అవుసరము. మానసికముగను, శారీరకముగను బద్ధకము గలవారు త్రోవ ప్రక్కన పడిపోవుదురు,

మీరు కొన్ని యోచనలు చేయండి, కొన్ని గమ్యములను ఏర్పరచుకొనండి. వాటిని సాధించుటకు కృషి చేయండి. నీవు ఒక బోధకుడవైనను, సంఘనాయకుడవైనను, సామాన్య సభ్యుడవైనను సరే నీవు దీనిని చేయుట అవుసరము. నీవట్లు చేసిన యెడల ప్రభువు కొరకు నీవు సాధించగలిగిన దానిని బట్టి ఆశ్చర్యపడుదువు. నీవేర్పరచుకొనిన లక్ష్యమును సాధించిన తరువాత దానికంటె ఉన్నతమైన లక్ష్యమును మరియొక దానిని నిర్ణయించుకొనుము. ఫలితము సాధించుట కొరకు నిన్ను నీవే సవాలు చేసుకో. నీవు విజయమును పొందుటకు సహాయకరముగా ప్రభువు సహోదరులు ఉన్నారు. నిన్ను బలపరచు క్రీస్తులో నీవు సమస్తము సాధించగలవని జ్ఞాపక ముంచుకొనుము (ఫిలిప్పీ 4:13).

# కేథలిక్కుల మతము క్రైస్తవ్యము కాదు - 3
## (Catholicism is Not Christianity)

• కేథలిక్కు సంఘము అనేక శతాబ్దాలుగా చేయుచున్న దుర్బోధలను సత్యవాక్కులో మనము యిదివరకే కొన్ని గమనించి యున్నాము. అవి బైబిలుకు కేవలము విరుద్ధములని కూడా గమనించి యున్నాము. ఈ సంచికలో రోమన్ కేథలిక్కులు చేయు మరికొన్ని బోధలను దైవ వాక్యపు వెలుగులో పరిశీలించి ఈ యంశమును ముగించెదము.

## అవస్థాభ్యంగము (Extreme Unction)

## క్రైస్తవులకు అవస్థాభ్యంగము అవుసరమా ?

క్రైస్తవ్యము ఇట్లనుచున్నది : క్రీస్తు యొక్క అనుచరులు తమ మరణ ఘడియలో సాతానుతో తమ స్వశక్తితో పోరాడుటకు క్రీస్తు వారిని విడిచిపెట్టరు. లేదా ఏదో ఒక తైలముతో వారికి బలము నీయరు (1పేతురు 1:5). గాని దేవుని శక్తి మనలను నడిపించును.

కడవరి దినము వరకు కాపాడగల దేవుని శక్తి యందు అపొ.పౌలు నమ్మియుండెను (2తిమో 1:12).

దేవుని యందలి విశ్వాసమును బట్టి మరణపు లోయలో సంచరించు సమయమున భయపడనవుసరం లేదని దావీదు కూడ తెలియజేసాడు (కీర్తన 23:4).

7\. మరణావస్థలో యున్నవారికి "పరిశుద్ధ తైలము" వ్రాసి యాజకుడు ప్రార్ధనలు చేయాలనే బోధగాని, ఆచరణగాని బైబిలులో లేదు.

కేథలిక్కుల మతము : "అవస్త్రాభ్యంగము అనునది యాజకుడు రోగియైన వానిని తైలముతో అభిషేకించి ప్రార్థించుట. స్వాములు లేక యాజకులు అట్లు ప్రార్ధన చేయుట ద్వారా రోగులు ఆత్మీయు ఆహారమును, శారీరక బలమును పొందుటయే గాక రక్షణ పొందుటకది ఆస్కారమగును"(Gibbons, Page 314 ).

గమనిక : కేథలిక్కుల ఆచారమునకు ఆధారముగా యాకోబు 5:14-15ను వినియోగింతురు. అయితే వారనుకొను సంగతిని అది చెప్పుటలేదు. కేథలిక్కులు గురువు, లేక యాజకుడు(Priest) వచ్చి ప్రార్థించాలని చెప్పుదురు, గాని బైబిలయితే పెద్దలను గూర్చి అందు చెప్పుచున్నది. కేథలిక్కులయితే మరణ ఘడియలో యున్నవారిని సిద్ధపరచుట కొరకు ఈ తైలాభిషేకము అని చెబుతారు, గాని అది రోగిని స్వస్థపరచుట కొరకని బైబిలు చెప్పుచున్నది. ఈ లేఖన భాగము కేథలిక్కుల అసత్య సిద్ధాంతమునకు ఏ రకమైన ఆధారము నిచ్చుటలేదు. చీకటి యుగముల (Dark Ages) కాలములో కేథలిక్కుల మస్తిష్కములో ఉద్భవించిన ఊహలే ఈ సిద్ధాంతము యొక్క మూలాధారములు.

## ప్రభురాత్రి భోజనము (The Lord's Supper)

రోమన్ కేథలిక్కులు ప్రభురాత్రి భోజనమును గూర్చి నాలుగు సిద్ధాంతములను ప్రవేశపెట్టిరి. దీనిని వారు దివ్య సత్ ప్రసాద సంస్కారమందురు. అవి : నిజ సాక్షాత్కారం(Real Presence) , సమర్పించే హక్కుగల పూజ (Transubstan-

tiation), దివ్యబలిపూజ, లేక సమూహపూజ (Holy Mass), మరియు ఏకాంకముపై సహవాసము అనునవి.

**నిజ సాక్షాత్కారం (Real Presence) :**

ప్రభురాత్రి భోజనములో రొట్టె ద్రాక్షారసములు నిజంగా క్రీస్తు యొక్క రక్త మాంసములుగా సాక్షాత్కరించునా ?

క్రైస్తవ్యము ఇట్లనుచున్నది : మత్తయి 26:26-28లో యిది "నా శరీరము" "నా రాక్తము" అని క్రీస్తు చెప్పు సరికి ఆయన రొట్టె ద్రాక్షారసములకు వేరుగా, భౌతికంగా ఇంకా జీవించే యున్నారు.

యోహాను 15:1లో "నేను నిజమైన ద్రాక్షావల్లిని" అని ఆయన చెప్పెను. యోహాను 10:9లో "నేనే ద్వారమును" అని ఆయన చెప్పెను. ఆయన సాక్షాత్తు ద్రాక్షావల్లి గాని, ద్వారము గాని అయి పోలేదు.

ఆలాగే రొట్టె ద్రాక్షారసములు ఆయన శరీరమునకు, రక్తమునకు గురుతుగా మాత్రమే ఈయబడెను.

కేథలిక్కుల మతము : "రెండవ శతాబ్దపు మధ్యకాలానికి ప్రభురాత్రి భోజనంలో క్రీస్తు వారి యొక్క నిజసాక్షాత్కారం యొక్క భావాలు బహుగా వ్యాప్తి జెందియున్నవని చెప్ప వచ్చును" (Walker, Page 98).

9.
"ఈ సంస్కారములో క్రీస్తు రక్త మాంసములు నిజంగా సాక్షాత్క రించును" (Mathews, Page 83).

గమనిక : క్రీస్తు వారి మాటలు రూపకాలంకారములు. రొట్టె ద్రాక్షారసములు ఆయన శరీర, రక్తములకు గురుతుగా వాటిని ఆయన యిచ్చెను.

**మూలికలు విజ చిహ్నముల వలె మారుట** (Trasubstantiation) :

రొట్టె ద్రాక్షారసములు క్రీస్తు యొక్క మాంసము, రక్తముగా ప్రభురాత్రి భోజనములో మారుననునది ఈ సిద్ధాంతము. ఈ మూలికలు క్రీస్తు రక్త మాంసములుగా మారితే, ఈ మార్పు ఎట్లు, ఎప్పుడు సంభవించును? నిజంగా ఈ మార్పు సంభవించునా ?

క్రైస్తవ్యము ఇట్లనుచున్నది : అట్లు జరుగనే జరుగదు

కేథలిక్కుల మతము : అట్లు జరుగును.

గమనించుము : ఒక లేఖకుడిట్లన్నాడు : "అది నిజంగా మర్మయుక్తమైన సిద్ధాంతము; మన అనుభవమంతటిలోను దానిలాంటిది యేదీలేదు గనుక గ్రహించు కొనుట కష్టము" (Conway, Page 255).

**దివ్య బలిపూజ లేక సమూహపూజ** (Sacrifice of Mass) :

దివ్యసత్ ప్రసాదము లేక ప్రభురాత్రి భోజన 'సంస్కార' మును గూర్చిన సిద్ధాంతముల నుండి సమూహపూజ వెలువడెను (Miller, Page 15). అయితే ప్రభురాత్రి భోజనమొక దివ్య బలిపూజా ?

క్రైస్తవ్యము : ప్రభురాత్రి భోజనము సంభవించిన, సమాప్తియైన బలికి జ్ఞాపకార్థముగా

10\.
ఇయ్యబడియున్నది (లూకా 22:19).

క్రీస్తు యొక్క బలి ఒక్కసారే (హెబ్రీ 7:26-27), అందరి కొరకు (హెబ్రీ 10:10).

: క్రీస్తు యొక్క బలి పదే పదే జరుగ వలసిన పనిలేదు (హెబ్రీ 9:25-26).

ప్రభురాత్రి భోజనం ఒక జ్ఞాపకార్థము, అదొక బలికాదు (1కొరింథీ 11:26).

క్రీస్తును మనం మరల బలి చేయరాదు (హెబ్రీ 6:6).

కేథలిక్కుల మతము : "ఈ దివ్య బలిపూజ, జరిగిపోయిన బలికి జ్ఞాపకార్థముగా కాదుగాని, అది దానికదే అక్షరార్థముగా ఒక బలియై యున్నది" (Bishop of England; Vindication of the Bull on Anglican orders, Page 12).

"దివ్యబలిపూజ (Sacrifice of Mass) సిలువపై జరిగిన దాని పోలియున్నది. ఈ రెండింటిలోను బలియైనవాడు ప్రధాన యాజకుడు, ఒక్కడే-ఆయన యేసుక్రీస్తు" (Mathews, Page 89).

**గమనిక :** దివ్య బలిపూజ మోషే కాలము నాటి ఆచార కర్మలకు తిరగి వెళ్లుటయే. ఆది క్రీస్తుకు ఘనత తెచ్చుటకు ఉద్దేశించబడిన (సిలువపై ఆయనను బలి అర్పించుట) దానిని బట్టియే సర్వకాల సర్వమానవుల పాప పరిహారార్థము కొరకు ఆయన ఒక్కసారే చేసిన బలిని నిరాకరించు చున్నట్లగుపడుచున్నది. రోమన్

కేథలిక్కులు దేవతార్చన చేయు మతములనుండి అనేక సంగుతులను తెచ్చుకొనినందున, పురాతన ఆచార కర్మలకు వారు మరలుట ఆశ్చర్యము కాదు.

ఈ సిద్ధాంతము ఉద్భవించుటలోని విధానమును మనము గమనించవచ్చును. మొదట ఊహాగానము-క్రీస్తు యొక్క సాక్షాత్కారము; అయితే ఆయన శరీరము సంగతి యేమి చేద్దాం ? దాన్ని ప్రతిసారి బలి యిద్దాం! యిదీ జరిగిన సంగతి.

**ఏకాంకముపై సహవాసము (Communion under one kind) :**

గురువు (Priest) ఒక్కడే ద్రాక్షారసము సేవించుటలో సభ్యులతో సహవాసమెట్లు ఏర్పడును ?

| | |
|---|---|
| క్రైస్తవ్యము ఇట్లనుచున్నది | : "మీరు ఈ రొట్టెను తిని, యీ పాత్ర లోనిది త్రాగునప్పుడెల్ల ప్రభువు వచ్చు వరకు ఆయన మరణమును ప్రచురించు దురు" (1కొరింథీ 11:26). |
| | : రొట్టె ద్రాక్షారసములలో అందరు పాలు పుచ్చుకొనాలి. |
| కేథలిక్కుల మతము | : గురువులు మాత్రమే ద్రాక్షారసమును సేవించవలయును (Mathews,Page 90). ఎందువలన ? |
| | -ద్రాక్షారసమును నిల్వయుంచుటలో ఇబ్బందులు |
| | -ద్రాక్షారసము కారిపోయే ప్రమాదము |
| | -అందరికీ పంచుటలో కష్టము గనుక అందరి కొరకు ఒక్కడే త్రాగితే చాలు ! |

-కొన్ని ప్రాంతాలలో ద్రాక్షారసము లభించదు.

గమనిక : యిది కేథలిక్కుల దుర్బోధ ఫలితం. క్రీస్తు యొక్క రక్తము నిజంగా ఆ పాత్రలో యుంటే అది కారిపోతే, పడిపోతే అవమానకరమే. అందువలన సంఘ సభ్యుల దగ్గర నుండి పాత్ర బహిష్కరించబడింది. బైబిలు బోధ నిరాకరించబడింది. కేథలిక్కుల సిద్ధాంత ప్రకారము సామాన్య మానవుడు ఈ విషయంలో దేవుని వాక్యానికి లోబడలేదు. పౌరోహిత్య దుర్బోధవలన అతనికున్న గొప్ప అవకాశం నేల మట్టమై పోయింది.

**యాజక ధర్మము వివాహములను గూర్చిన అబద్ధ బోధలు :**

**బైబిలు యాజక ధర్మమును ప్రోత్సహించుచున్నదా ?**

| | | |
|---|---|---|
| క్రైస్తవ్యము ఇట్లనుచున్నది | : | బైబిలు ఈ విషయంలో మౌనియై యున్నది సరిగదా క్రైస్తవులందరు "పరిశుద్ధ యాజకులని" "రాజులైన యాజక సమూహమని" చెప్పుచున్నది (1పేతురు 2:5-9). |
| | | ఏదో ఒక తరగతి వారు మాత్రమే యాజకులు (గురువులు) అనుట బైబిలు విరుద్ధము. |
| కేథలిక్కుల మతము | : | "పరిశుద్ధ హస్త నిక్షేపణము, యాజక (గురువుల) ధర్మము ప్రభువుచే స్థాపించ బడిన సంస్కారము కాదని ఎవడైన అనిన యెడల, లేదా అది మానవకల్పితమే అని చెప్పిన యెడల... అతడు శాపగ్రస్థుడవును గాక" (Mathews, Page 100). |

**వివాహము :**

సంఘసభ్యుల వివాహ సంబంధ విషయాల్లో ఆజ్ఞలు జారీ చేయుటకు సంఘమునకు హక్కు కలదా ?

| | |
|---|---|
| క్రైస్తవ్యము ఇట్లనుచున్నది | : "వివాహము అన్ని విషయములలో ఘనమైనది" (హెబ్రీ 13:4). వివాహమును స్థాపించవాడు దేవుడే. అయితే వైవాహిక సంస్థను దేవుడు కేథలక్కుల చేతికి మాత్రము అప్పగింప లేదు (ఆది.కా. 2:24; మత్తయి 19:6). |
| కేథలిక్కులు | : వివాహ విషయములో కేథలిక్కు సంఘములో పలుమార్పులు సంభవించు చుండుట వలన స్కాట్ అనునత డిట్లన్నాడు : "సంఘము అభివృద్ధి చెందుట వలనను, పరిస్థితులలో మార్పులు సంభవించి నందువలనను కేథలిక్కు సంఘము వివాహ సంబంధ మైన విషయాల్లో తన ఉత్తర్వులను కూడ మార్పుచేసెను" (Mathews, Page 105). |

గమనిక : పోపు పొరబడని వాడన్నప్పుడు (infallible), వివాహ సంస్కారమును కూడ అంగీకరించవలసినదే. ఏది అవుసరమని తోచితే దాన్ని ఉత్తర్వులు ద్వారా అది జారీ చేయవచ్చును. చివరకు వ్యక్తిగత సంగతులలో కూడ జోక్యము చేసుకొనవచ్చును. అయితే అది క్రైస్తవ్యము కాదు. మానవులు దేవుని దగ్గరకు వచ్చి పోపును విడనాడినప్పుడు పై సిద్ధాంతము యొక్క అసత్యాన్ని వారు బట్ట బయలు చేయుదురు.

బ్రహ్మచర్యము (Celibacy) :

దేవుని పరిచారకులు వివాహము చేసికొనకూడదా ?

| | |
|---|---|
| క్రైస్తవ్యము ఇట్లనుచున్నది | : వివాహము ఘనమైనదిగా ఎంచుకోవాల (హెబ్రీ 13:4). పెద్దలు పరిచారకులు వివాహితులే (1తిమోతి 3; 2,12).<br>వివాహమును దేవుని పరిచారకులు ఎంచుకోవచ్చును (1కొరింథీ 9:5).<br>వివాహమును నిషేధించేది విశ్వాసభ్రష్ట సంఘము. అది దాని గురుతు (1తిమో 4:1-3). |
| కేథలిక్కులు | : బ్రహ్మచారులు మాత్రమే గురువులుగా (స్వాములుగా) యుండతగును. |

గమనిక : స్వేచ్ఛాపూర్వకముగా బ్రహ్మచారులుగా యుండుటకు దేవుడు అనుమతించును గాని బలవంత బ్రహ్మచర్యమును కాదు (మత్తయి 19:12). రోమన్ కేథలిక్కు సంఘము తన చిత్తాన్ని బలవంతముగా సభ్యులపై రుద్దుటకిది ఒక నిదర్శనము. బలవంత బ్రహ్మచర్యము నంగీకరించిన తన గురువుల అవినీతి గాథలు ఎన్నెన్నో యున్నాయి.

## మరియను గూర్చి అబద్ధ బోధలు
(False teachings about Mary)

మరియ దేవుని తల్లా ? (Was Mary the mother of God ?) :

| | |
|---|---|
| క్రైస్తవ్యము ఇట్లనుచున్నది | : బైబిలు ఆమెను మరియ అని పిలచుచున్నది. ఇతర స్త్రీల కున్న బలహీనతలే |

ఆమెకు కూడా కలవు (లూకా 2:22).

ఆమెను మానవ మాత్రురాలుగనే యేసు గుర్తించెను (యోహాను 2:3-4).

యేసు ఆమె రక్షకుడని మరియ గ్రహించెను (లూకా 1:47). గనుక ఆమెకు రక్షణ అవుసరమాయెను.

కేథలిక్కులు : ఆమె ధన్యురాలైన కన్య మరియ. ధన్యురాలైన మన తల్లి (Blessed Mother) ధన్యురాలైన స్త్రీ (Blessed Lady).

## మరియ నిరంతరము కన్యగానే యుండెనా ? (Was Mary a Perpetual Virgin ?) :

క్రైస్తవ్యము : మార్కు 6:3లో యేసుకు సోదర సోదరీ లున్నట్లు విశదముగా యున్నది.

ఆమె తన మొదటి కుమారుని కను వరకు యోసేపు ఆమెను (లైంగికముగా) ఎరుగకుండెను (మత్త 1:25). గలతీ 1:19 కూడ చదువుము.

కేథలిక్కులు : కేథలిక్కు సంఘము యొక్క ప్రగాఢ విశ్వాసమేమంటే మన ధన్యురాలైన ఆమె (మరియు) కడవరి వరకు మచ్చలేని కన్యగా జీవించెను. గర్భము ధరించక ముందు కూడా ఆమె కన్యయే (Mathews, Page 110).

**మరియకు పాపము లేకుండెనా ? (Was Mary without Sin?) :**

క్రైస్తవ్యము ఇట్లనుచున్నది : "అందరును పాపము చేసి దేవుడను గ్రహించు మహిమ పొందలేకపోవుచున్నారు" (రోమా 3:23).

కేథలిక్కులు : ఆదిమ పాపపు ప్రతివిధమైన కళంకము నుండి ధన్య జీవియైన కన్య మరియ భద్రపరచబడెను (Gibbons, Page 140).

: ఆమె ఆదిమ పాపము నుండియే గాక, నిజంగా చేసే ఏ విధమైన పాపము కూడ ఆమె చేయలేదు (Mathews, Page 113).

**ప్రతిమలు, అవశేషముల ఆరాధన (Worship of Images & Retlics) :**

క్రైస్తవ్యము ఇట్లనుచున్నది : "దేవుడు ఆత్మయై యున్నాడు. గనుక ఆయనను ఆరాధించు వారు ఆత్మతోను, సత్యముతోను ఆరాధించవలెను" (యోహాను 4:24).

కేథలిక్కులు : క్రీస్తుయొక్కయు, ఆయన తల్లి కన్య మరియ యొక్కయు ప్రతిమలు,మరియు ఇతర పరిశుద్ధుల ప్రతిమలు సంఘాలయాల్లో ప్రత్యేకంగా యుంచవలెను. వాటికి తగిన ఘనత, ఆరాధన అర్పించవలెను. మనము ముద్దు పెట్టుకొను ప్రతిమల వలన అవి ఎవరి పోలికగా యున్నవో వారిని అనగా క్రీస్తును, ఆయన పరిశుద్ధులను మనము ఆరాధింతుము (Gibbonss, Page 164).

గమనిక : ప్రతిమలను మేము ఆరాధించుట లేదని కేథలిక్కు సంఘము చెప్పును. అయితే ఎవరి పోలిక చొప్పున అవి యున్నవో వాటినే యదార్ధ మూర్తులుగా ఆరాధించుట వలన ఆ సంఘము నిజానికి ప్రతిమారాధనను, విగ్రహారాధనను ప్రోత్సహించుచున్నది.

**పరిశుద్ధులను, దేవదూతలను ఆరాధింపవచ్చునా ? (May one venerate and revere Saints and Angels ?) :**

| | | |
|---|---|---|
| క్రైస్తవ్యము ఇట్లనుచున్నది | : | మృతులైన పరిశుద్ధులు (గాని ఇంకెవరైనా గాని) ప్రార్ధన వినలేరు (ప్రసంగి 9:6).<br><br>మానవునికి దేవునికి మధ్య ఒకే ఒక్క మధ్యవర్తి యున్నాడు, ఆయన క్రీస్తు యేసను నరుడు (1తిమోతి 2:5; యోహాను 14:6).<br><br>దేవతార్చనను బైబిలు ఖండించుచున్నది (కొలస్స 2:18).<br><br>దూతలు సృష్టింపబడిన పరిచారకులు, వారిని ఆరాధించుట విగ్రహారాధన యగును (హెబ్రీ 1:5-13; ప్రక 22:8-9). |
| కేథలిక్కులు | : | "పరిశుద్ధులందరు పరలోక నివాసులు. వారు భూమి మీద పరిశుద్ధమును పవిత్రమునైన జీవితము జీవించి, అద్భుతముల ద్వారా యోగ్యతను పొంది యందున అట్టివారు పూజార్హులని సంఘము అధికార యుక్తముగా ప్రకటించును (Mathews, Page 106). |

18\. కేథలిక్కు సంఘసభ్యులు "పరిశుద్ధులని" ప్రకటింపబడిన వారికి ప్రార్థించాలని, సభ్యులు ఈ "పరిశుద్ధులను" వేడుకొనాలని ఆ సంఘ గురువులు వారికి బోధింతురు (Mathews, Page 106).

గమనిక : బైబిలును విడనాడి మానవ పారంపర్యాచారముల వైపు తిరుగుట వలన అనేక నూతన పద్ధతులు సంఘములో ప్రవేశపెట్టబడెను. క్రీస్తు కాలము నాటికి యూదులలో విగ్రహారాధన తుడిచిపెట్టబడినను, సంఘము విశ్వాస భ్రష్టత్వములో పడిపోయిన తరువాత దేవతార్చన సంబంధమైన అనేక సంగతులు కేథలిక్కు సంఘములోనికి కొనితేబడెను, సరిగదా పాత కాలమునాటి ఆరాధన విధానము కూడ కొనితేబడెను. మొదటిగా యూదుల ఆరాధనలోని బలులు, యాజకుడు, యాజక విధానము కొనితేబడెను.

తరువాత బైబిలు సంబంధము కాని ఆచారములు కొనితేబడెను-వ్యక్తిపూజ, మానవ ఘనతలు పైకెత్తబడెను. దాని ఫలితమేమి ? ఉదాహరణకు 12 మందిలో ఒకడైన పేతురును గమనించుదాం. అతడు అపొస్తలులలో ప్రధముడని పైకెత్త బడెను. తరువాత అట్టి ఘనత వహించిన స్థానములో యుండుట కొరకు ఒక ఆకృతి తయారు చేయబడెను.

లేదా, మరియనే మరొక ఉదాహరణగా గమనించుదాం. యేసు తల్లియైన మరియ యని బైబిలు ఆమెను పిలుచుచున్నది. క్రమేపి ఆమెకొక ఘనతను ఆపాదించారు. మిగతా స్త్రీల కంటే పైగా ఆమె హెచ్చింపబడి ఆరాధింపబడుటకు మొదలిడెను. తరువాత అట్టి ఘనత వహించగల ఒక ఆకృతి, ప్రతిమ తయారు చేయబడెను.

అపొస్తలుల సంగతి కూడ అంతే- అందరు సామాన్యులే, సమానులే. అయితే వారిలో ఒకరికంటె మరొకడు గొప్ప అని ప్రచారము చేయబడెను.

తరువాత వారి ప్రతిమలు తయారు చేయబడెను. ఫలితం ? విగ్రహారాధన ! ఇదంతా జరుగడానికి కొన్నివందల సంవత్సరాలు పట్టెను. గాని చివరకు దేవునికి అతిహేయమైన విగ్రహారాధన కేథలిక్కులలో ఆరంభించబడెను. అది ఇంకను కొనసాగుచునే యున్నది. ఎందువలన ? ప్రజలు దేవుని వాక్యమును విడనాడినందు వలన !!

## ముగింపు

క్రైస్తవ్యమునకు, కేథలిక్కుల మతమునకు గల కొన్ని ప్రాధమిక వ్యత్యాసము లను గత మూడు సంచికలలో గమనించి యున్నాము. పలు రకములైన నూతన పద్ధతులను ప్రవేశ పెట్టుట ద్వారా, క్రీస్తు సంఘము క్రమముగా తన రూపురేఖలను కోల్పోయింది. క్రమముగా సంభవించిన మార్పుల వలన ఆదిలో యున్న క్రీస్తు సంఘమునకు భిన్నమైన మరొక సంఘము, రోమన్ కేథలిక్ సంఘము ఆవిర్భవించింది. ఈ మార్పులు చేర్పులు సామాన్య ప్రజల అభీష్టము వలన గాక ఆయా కౌన్సిళ్ళు, సినడ్లు, బిషప్పులు, గురువుల చేసిన తీర్మానముల వలన సంభవించాయి.

సత్యమును అన్వేషించు వాడెవడును కలుషిత వాతావరణములో యుండలేడు. క్రీస్తును గూర్చి, ఆయన సంఘమును గూర్చి సత్యమును కనుగొన్న అనేకులు కేథలిక్కు సంఘమును, మతశాఖలను విడనాడి యున్నారు. అసత్య సంకెళ్లను ఛేదించుకొని క్రీస్తులో యున్న స్వాతంత్రములోనికి అనుదినం వేలకొలది వచ్చుచునే యున్నారు. అందుకే యేసు "మీరు నా వాక్యమందు నిలిచిన వారైతే నిజముగా నాకు శిష్యులైయుండి సత్యమును గ్రహించెదరు; అప్పుడు సత్యము మిమ్మును స్వతంత్రులనుగా చేయునని చెప్పెను"(యోహాను 8:31).

**Books Consulted :**

1. Faith of our Fathers by J.C. Gibbons.
2. Basic Errors of Catholicism by Paul Mathews.
3. A Survey of Church History by Waymon D. Miller

4. The Story of the Chucrh by A.M. Renwich
5. Our Fathers of Faith and Ours by Phillip Schaff.
6. Bible Handbook by H.M. Halley etc.

# విగ్రహారాధనను బైబిలు ఖండించుచున్నదా ? మనం దేవుని ఎట్లు ఆరాధింపవలెను ?

ప్రపంచంలో చాల చోట్ల విగ్రహారాధన కలదు. ముఖ్యంగా భారతదేశంలో చాల ఎక్కువ. భారతదేశంలో ముక్కోటి దేవతలున్నారని మన పూర్వీకులు చెప్పేవారు. అయితే ఇప్పుడు జనాభా పెరుగుదలతో పాటు దేవుళ్ళనబడే వారి సంఖ్య కూడా రెట్టింపు అయి ఉండవచ్చు. ఏథెన్సు పట్టణస్థులు కూడా బహు విగ్రహారాధికులు. "ఆ పట్టణమంతా విగ్రహములతో నిండియుండుట చూచినందున పౌలు పరితాపము పట్టలేకపోయెను" (అపొ.కా. 17:16).

ఈ విగ్రహాలు-బంగారం, కర్ర, వెండి, రాయి మొదలగు వాటితో చేయబడి పూజింపబడుతున్న [illegible]ఇనులు.

వీటి రూపాలు - మనుష్యులు, పక్షులు, చతుష్పాద జంతువులు, పురుగులు (రోమా 1:23, అపొ.కా. 17:29,30); ఇంకనూ పంచభూతములను కూడా పూజింతురు. సూర్యుడు, చంద్రుడు, నక్షత్రాలు, గ్రహాలు మొదలగునవి.

ఈ విధంగా పూజించడం అనాది కాలమునుండి వచ్చుచున్నది. బబులోనులో ముఖ్యంగా అబ్రహాము కాలములో విగ్రహారాధన జరిగినది (యెహోషువ 24:2). విగ్రహాలను గూర్చి బైబిలులో మొదటగా ఆది 31:30-35 లలో చదువగలం-రాహేలు తన తండ్రి గృహ దేవతలను దొంగిలించినట్లు చూడ గలం.

## 21.
## ఎందుకు విగ్రహాలను పూజించుచున్నారు ?

మనుష్యుడు చూచిన దానినే నమ్ముతాడు. దేవుడు వారికి ఎదురుగా కనబడాలి (లేవీ 26:1). ఏదో ఒక రూపంలో ఎదుట కనబడాలి. తోమా యేసు తిరిగి లేచియున్నాడను దానిని చూచి నమ్మవలెనని తలంచినాడు (యోహాను 20:25). మనుష్యులకు కనబడే వాటిమీదనే వారు విశ్వాసం కలిగి ఉంటారు. మోషే దేవుని ధర్మశాస్త్రం తీసికొనివచ్చుటకు వెళ్ళియుండగా ఇశ్రాయేలీయులు వారి ముందర నడచుటకు అహరోను ద్వారా ఒక బంగారు దూడను చేయించు కొన్నారు, మ్రొక్కారు (నిర్గమ. 32:1).

సాధారణంగా చాలా విగ్రహాలు భయంకర రూపంలో ఉంటాయి. పెద్ద పెద్ద కండ్లు, పెద్దనోరు, నాలుక, ఎక్కువ చేతులు, తలలు ఈ విగ్రహాలకు ఉంటాయి. కనుక మనుష్యులు భయపడి వాటిని పూజించుచున్నారు.

### విగ్రహారాధనను బైబిలు ఖండించుచున్నది :

"నేను తప్ప వేరొక దేవుడు నీకుండకూడదు... దేని రూపమునయినను, విగ్రహమునయినను చేసికొనకూడదు-సాగిలపడకూడదు-పూజింపకూడదు" (నిర్గమ కా. 20:3-6). విగ్రహారాధికులందరు అగ్ని గంధకములతో మండుచున్న గుండములో పాలు పొందుదురని ప్రకటన గ్రంధకర్త వ్రాయుచున్నాడు (ప్రకటన 21:8; 22:15). యెహోవాను విడిచి వేరొకని ఆశ్రయించు వారికి శ్రమలు విస్తరించును (కీర్త 16:4). లోకములో విగ్రహము వట్టిదని పౌలు చెప్పుచున్నాడు (1కొరింథీ 8:4). అనగా దానిలో ఏమియూ లేదు పదార్థం తప్ప పరమార్థం లేదు. దృశ్యమైనవి అనిత్యములు-అదృశ్యమైనవి నిత్యములని 2కొరింథీ 4:18లో చూడగలం. అనగా దేవుడు ప్రతిమల రూపాలలో కనిపించుచున్నట్లయితే ఆయన నిరంతరం ఉండేవాడు కాదు. బైబిలు బోధించు దేవుడయితే ఆత్మ స్వరూపి (యోహాను 4:24). ఆత్మకు రంగు, రుచి, వాసన ఉండదు. కంటికి కనబడదు.

కనుక ఆయన నిరంతరం ఉండేవాడు. విగ్రహమునకు రంగు, రుచి (ఆ పదార్థం యొక్క రుచి) వాసన ఉంటాయి కనుక అవి నాశనమవుతాయి.

**విగ్రహారాధన ఎందుకు ఖండించబడెను ?**

మొదటిగా విగ్రహాలు ఎవరిని రక్షించలేవు. ఎవరైనా దేవునిని నమ్ముకొనేది రక్షణ కొరకు గదా ! అయితే ఈ విగ్రహాలు ఆ పనిని చేయలేవు సరిగదా వాటిని వాటికవే కాపాడు కొనలేవు. ప్రకృతి వైపరీత్యాల సమయంలోను పెద్దవాటిని నిర్మించే సమయాలలోను అవి నాశనమవుతూ ఉంటాయి.

రెండవదిగా అవి మనుష్యుల చేతి పనులు. అవి కంసాలిగాని, ఒక వడ్రంగి గాని-లేక కుమ్మరి గాని చేసే ప్రతిమలు (యెష 44:9-7). దేమేత్రి అను కంసాలివాడు అర్తెమిదేవికి వెండి గుళ్ళను చేసి బాగా లాభపడెను (అపొ.కా. 19:24:25). ఇదొక వ్యాపారంగా మారెను.

మూడవదిగా వీటికి (విగ్రహాలకు) శక్తిలేదు. నోరుండియు పలుకవు కళ్ళుండియు చూడవు, చెవులుండియు వినవు... ముక్కులుండియు వాసన చూడవు.. (కీర్త 115:4-8). ఏలియా కాలంలో ఆయన నిజ దేవుని శక్తిచేత ఖండిపంబడిన దూడను అగ్ని చేత కాక దేవున మహిమచే దహింపజేసెను. బయలు దేతను పూజించిన 450 మంది ప్రవక్తలు ఓడిపోయిరి (1రాజులు 18:21-40). షద్రకు, మేషకు-అబెద్నగో అనువారు తాము రాజు చేయించిన విగ్రహాన్ని మ్రొక్కమని చెప్పినపుడు ఆ విగ్రహం వారిని ఏమియు చేయలేదు. పైగా దేవుడు వారిని అగ్ని గుండమునుండి రక్షించి శక్తి గల దేవుడాయెను (దానియేలు 3:1-29).

**విగ్రహారాధనను గూర్చిన హెచ్చరికలు :**

"విగ్రహములకు దూరముగా పారిపోవుడి" (1కొరింథీ 10:14). "చిన్నపిల్లలారా విగ్రహముల జోలికి పోకుడి" (1యోహాను 5:21). "యెహోవా

సెలవిచ్చుచున్న దేమనగా - అన్యజనముల ఆచారముల నభ్యసింపకుడి, ఆకాశమందు అగపడు చిహ్నములకు జనములు భయపడును, అయితే మీరు వాటికి భయపడకుడి. జనముల ఆచారములు వ్యర్థములు, అడవిలో నొకడు చెట్టు నరకునట్లు అది నరకబడును, అది పనివాడు గొడ్డలితో చేసినపని. వెండి బంగారములచేత పనివారు దానిని అలంకరింతురు, అది కదలక యుండునట్లు మేకులు పెట్టి సుత్తెలతో బిగగొట్టి దాని నిలుపుదురు. అవి తాటిచెట్టు వలె తిన్నగా ఉన్నవి, అవి పలుకవు నడువనేరవు గనుక వాటిని మోయవలసివచ్చెను; వాటికి భయపడకుడి అవి హానిచేయ నేరవు మేలుచేయుట వాటివలన కాదు." (యిర్మీయా 10:2-5).

## క్రైస్తవులమని చెప్పుకొనువారు చేయుచున్న ఆరాధన :

మరియమ్మను దేవుడుగా విగ్రహారాధన చేయించడం. ఆ మరియ చేతిలో ఇంకనూ యేసుక్రీస్తు బాలునిగా ఉంచడం బహు విచారకరం. మరియ యేసు పుట్టుకకు ఒక సాధనం మాత్రమే. యేసు తరువాత ఆమెకు పిల్లలు శారీరక సంబంధం వలన కలిగిరి (మత్తయి 13:55). కానా అను పెండ్లి విందులో మరియ అభ్యర్థనకు యేసు వెంటనే స్పందించలేదు... "అమ్మా నాతో నీకేమి పని" (యోహాను 2:4) అని చెప్పెను. ఈ లోకంలో మరియ కుమారునిగా తన తల్లి బాధ్యతను యోహానుకు అప్పగించెను (యోహాను 19:26,27). యేసు మాత్రమే మన పాపముల పరిహారం నిమిత్తం సిలువలో రక్తం చిందించెను. యేసు ఆరోహణమైన తరువాత శిష్యులతో పాటు యేసు తల్లియైన మరియ ఏకమనస్సుతో ఎడతెగక ప్రార్థన చేయుచుండెను (అపొ.కా. 1:13,14). కనుక ఆమె దేవత కాదు-దేవుడు కాదు-ఆమెను పూజింపరాదు. ఆమె మధ్యవర్తి కూడా కాదు (1తిమో 2:5). యేసుక్రీస్తు మాత్రమే దేవునికి-మనకు మధ్యవర్తి. యేసుక్రీస్తు రూపమును చేసికొని పూజించడం కూడా విగ్రహారాధనయే. వీటిని విసర్జించాలి.

24.

## మనం ఎట్లు దేవుని ఆరాధించాలి ?

"దేవుడు ఆత్మ గనుక ఆయనను ఆత్మతోను సత్యముతోను ఆరాధించ వలెను" యోహాను 4:24.

ఆత్మతో అనగా పూర్ణాత్మతోను, పూర్ణమనస్సు, పూర్ణవివేకం, పూర్ణ హృదయం, పూర్ణశక్తితో ప్రేమించాలి (మత్తయి 22:37).ఆత్మతో పాడుదును, .... ఆత్మతో ప్రార్ధన చేతును (1కొరింథు 14:15) పాటలు పాడునప్పుడు పూర్తిగా మనం దేవునిలో లీనమౌతూ జిహ్వాఫలాన్ని అర్పించాలి (హెబ్రీ 13:15). ప్రార్ధన చేయునప్పుడు అడిగినవి పొందియున్నామను విశ్వాసంతో చేయాలి (మత్తయి 6:8) మంచి మనస్సుతో వాక్యం వినాలి (లూకా 8:15). ప్రభురాత్రి భోజనం వివేచనతో తీసుకోవాలి (1కొరింథీ 11:29). ఉత్సాహంగా కానుకలను ఈయవలెను (2కొరింథీ 9:7).

సత్యంతో అనగా, "సత్యమందు వారిని ప్రతిష్ట చేయుము-నీ వాక్యమే సత్యము" (యోహాను 17:17). వాక్య ప్రకారంగా ఆరాధించాలి. మనుష్యుల పద్ధతులు, పారంపర్యాచారాలనుబట్టి ఆరాధించరాదు. దేవుడు మనలను వాక్యంతో ఉదకస్నానం చేయించెను (ఎఫెసీ 5:26).

ప్రభువునందు ప్రియులారా బోధకులు విగ్రహారాధనను ఖండించవలసిన అవసరత ఎంతైనా ఉంది. దానిని గ్రహించి చక్కని సమయస్ఫూర్తితో ఖండించుట మంచిదని నా అభిప్రాయం. ఈ విధంగా మనం చేసిన యెడల తెలియని ఆరాధనను (విగ్రహారాధన) చేయుచున్నవారు నిజ దేవుని తెలిసికొని రక్షింపబడ గలరు. సువార్తకు రక్షించే శక్తి గలదు గనుక సువార్తను ప్రకటించుట మన భాధ్యత. దేవుడు మిమ్మును దీవించును గాక !

- డి. చిరంజీవి, నడిపూడి.

సహోదరులు హెచ్చరించిరి. భీమవరం గొల్లవానితిప్ప రోడ్‌లో యున్న క్రీస్తు సంఘమునకు సానబోయిన రాయప్ప గారు సువార్తికులుగా క్రీస్తు కొరకు కష్టపడి పని చేయుచున్నారు. రాయప్ప గారి దంపతులు, స్థానిక సంఘము వచ్చిన వారందరికి చక్కని విందునేర్పాటు చేసిరి. నూతన శతాబ్దము యొక్క శుభాభివందనములు తెలుపుచు సోదరులు సంతోషముతో తమ తమ గ్రామములకు తరలివెళ్లిరి.

2000 సంవత్సరము జనవరి 9వ తేదీ ఆదివారం పాలకొల్లు బంగారువారి చెర్వులో నిర్మించబడిన ఆలయమును జాషువా గూటం గారు రిబ్బను కత్తిరించి ప్రతిష్ఠించిరి. ఆ కూటమునకు గంటి సుబ్బారావ్ గారు తదితర ప్రముఖులు హాజరైరి. తదుపరి జరిగిన ఆరాధన కూటములో జాషువా గారు వాక్య పరిచర్య చేసిరి. సోదరులు జి.షద్రక్ గారు గొప్ప పట్టుదలతో అనేక కష్టములకోర్చి ఈ ఆలయమును నిర్మించిరి. పాలకొల్లు ప్రాంతములో ఆయన చేయుచున్న పని ప్రసంశనీయము.

కాకినాడ స్కూల్ ఆఫ్ ప్రీచింగ్ 15వ బైబిలు లెక్చర్‌షిప్ జనవరి 17నుండి 21వరకు అత్యంత ఘనముగా నిర్వహించబడెను. "నేటి సంఘమునకు అవుసరమైనది యేమిటి ? అను అంశముపై గొప్ప ప్రసంగములు ఈ లెక్చర్‌షిప్‌లో అందించబడెను. అమెరికా నుండి వచ్చిన సోదరులు జాన్‌ఫోర్డ్, బిల్‌మెయర్స్, రోజర్‌రైట్ గార్లును, ఢిల్లీ నుండి వచ్చిన సన్నీడేవిడ్ గారు, జాషువా గూటం, నెహెమ్యా గూటం గార్లు చక్కటి వాక్య పరిచర్య చేసిరి. స్త్రీలకు ప్రత్యేక తరగతులను సోదరి నేన్సీఫోర్డ్ గారు నిర్వహించి మంచి బైబిలు పాఠములను స్త్రీలకు ఆమె అందించిరి. సోదరులు టి.వి.యన్. కుమార్, నెహెమ్యా గూటం, నోబుల్‌రాజ్ ఆనంద్, మరియు జాషువా గూటం గార్లు ఆంగ్ల ప్రసంగములను తెలుగున కనువదించిరి. స్త్రీల కూటములో సోదరి నలిని గూటం, మరియు సోదరి సువార్త గార్లు ప్రసంగములను తెలుగునకనువదించుటలో సహాయపడిరి. లెక్చర్‌షిప్ అంతటిలోను 90 మంది క్రీస్తులోనికి బాప్తిస్మము పొందిరి. ప్రతికూటమునకు ఇంచుమించు రెండువేల మంది హాజరైరి. వచ్చిన వారందరికీ మంచి భోజన వసతి సౌకర్యములు కల్పించబడెను. 21వ తేదీ శుక్రవారం స్కూల్ ఆఫ్ ప్రీచింగ్ గ్రాడ్యుయేషన్ అత్యంత వైభవముగా జరిగెను. తర్ఫీదును ముగించుకొనిన 15 మందికి డిప్లొమాలు, బహుమతులు జాన్‌ఫోర్డ్ దంపతుల చేతుల మీదుగా అందజేయబడెను. పట్టభద్రులైన వారిని ఉద్దేశించి సోదరులు రోజర్‌రైట్ గారు, బిల్‌మెయర్స్ గారు బైబిలునుండి మంచి హెచ్చరికల నిచ్చిరి. కాకినాడ స్కూల్ ఆఫ్ ప్రీచింగ్‌ను చక్కగా నిర్వహించుచున్న నెహెమ్యా గూటం గారిని వచ్చిన వారందరు అభినందించిరి.

ఫిబ్రవరి నెల సువార్తికుల సదస్సు 22వ తేదీ మంగళవారం తూర్పుగోదావరి జిల్లా అమలాపురం మండలం దేవగుప్తంలో జరుగును. అందరుఆహ్వానితులే.

## ఉచితం! ఉచితం! ఉచితం!

మీ ఇంటనే ఉండి బైబిలును చదవండి.
యేసుక్రీస్తును ఆయన బోధనలను తెలుసుకోండి.
మేమిచ్చు ఉచిత బేసిక్ బైబిలు కోర్సులో చేరండి.
పోస్టుద్వారా ఆ పాఠములను పూర్తిచేసి ఒక బైబిలును
ఉచితముగా పొందండి.
ఈరోజే మాకు వ్రాయండి.

SATYA VANI, P.O. Box 80, KAKINADA - 533 001. A.P.

RNI Regd. No. 69973/98
Postal Regd. No. VM/KD/02/99

From :
**SATYA VAKKU**
P.O. BOX 80,
KAKINADA - 533 001.

To

Edited & Published and Owned by Joshua Gootam & Published at Satya Vani-Church of Christ & Printed by him at Satya Vani Publications, Sambbamurthy St., KAKINADA - 533 004. Editor : Joshua Gootam